05ATP13_05ATP13.qxd 13-08-2024 PM 11:01 Page 1



## గొర్రెల బాధిత కుటుంబాన్ని ఆదుకుంటాం



మృతి చెందిన గొర్రెలను పరిశీలిస్తున్న ఆర్‌డిఓ

**కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

కదిరి రూరల్ మండలంలోని మల్లయ్యగారిపల్లి తాండాలో సోమవారం రాత్రి కురిసిన వర్షానికి 37 గొర్రెలు కొట్టుకుపోగా 17 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. ఈ విషయం తెలుసుకున్న కదిరి ఆర్డిఓ వంశీకృష్ణ మంగళవారం మల్లయ్యగారిపల్లి తాండా సందర్శించి వర్షపు నీరు రావడానికి గల కారణాలను క్షుణ్ణంగా పరిశీలించారు. గత ఏడాది గ్రామ సమీపంలో వంకకు చిన్న పైప్‌లైన్‌తో కల్వర్టు నిర్మాణం చేపట్టడంతోనే నీరు పట్టక గ్రామంలోకి చుట్టుపక్కల ఇళ్లల్లోకి వరద నీరు చేరిందన్నారు. ఈ ప్రవాహానికి ఇంటి ఆరుబయట ఏర్పాటు చేసిన గొర్రెల పాకలోకి వరద నీరు ప్రవేశించడంతోనే వరద నీటి ఉధృతికి 37 గొర్రెలు కొట్టుకుపోగా 17 గొర్రెలు మృత్యువాత పడినట్లు బాధితుడు ఆర్డిఓ ముందు వాపోయారు. కల్వర్టు నిర్మాణానికి గల పూర్తి స్థాయిలో వివరాలు సేకరించి కల్వర్టు మార్చాలని ఇరిగేషన్ అధికారులకు ఆర్డిఓ ఆదేశించారు. గొర్రెలు చనిపోవడంతో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని ఆర్డిఓ తెలిపారు.

## నూతన చౌకధాన్యపు డిపో ప్రారంభం

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త**



లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేస్తున్న నాయకులు

మండల పరిధిలోని గాజుకుంటపల్లిలో షాఫ్-18ను మంగళవారం టిడిపి నాయకులు ప్రారంభించారు. టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత నూతన డీలర్ల నియామక ప్రక్రియలో భాగంగా టిడిపి నాయకుడు నాగరాజు భార్య నందినికి షాఫ్-18ను కేటాయించారు. దీంతో మాజీ మండల కన్వీనర్ రామానాయుడు, రైతు సంఘం నాయకులు అంజిన్‌రెడ్డి, బూదిలి సాంబశివారెడ్డి, ఇద్దే రఘునాథరెడ్డితో పాటు నాయకులు, కార్యకర్తలు పాల్గొని లబ్ధిదారులకు రేషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... టిడిపి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి పారదర్శకంగా సేవలు అందిస్తుందన్నారు.

## ప్రతి ఇంటిపై మువ్వన్నెల జెండా ఎగరాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఏపియం

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త**

దేశం మొత్తం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సిద్ధమవుతున్న తరుణంలో ప్రతి ఇంటిపై మువ్వెన్నెల జెండా ఎగరివేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి పిలుపునిచ్చారు. అజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయం నుండి ఎంపీడీఓ కార్యాలయం మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకూ నిర్వహించిన ర్యాలీలో వెలుగు సమాఖ్య సిబ్బంది, సర్పంచ్‌లు, పలువురు అధికారులు పాల్గొన్నారు. అంబేద్కర్ సర్కిల్‌లో మానవాహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ... జాతీయ సమైక్యతను చాటిచేప్పేలా ప్రతి ఇంటిపై మూడు రోజులు (13, 14, 15) జాతీయ పథకాన్ని ఎగురువేయాలన్నారు. దేశసమగ్రతను ఇనుమడింప చేశాలా ప్రతి ఒక్కరి సోదరభావంతో కలసి మెలసి ఉండాలన్నారు. స్వాతంత్రం కోసం అసువులు బాసిన జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాస్ చంద్రబోస్, వల్లభాయ్ పటేల్, ఝాన్సీలక్ష్మీబాయి తదితర దేశనాయకుల సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏపియం రమణప్ప, సర్పంచ్‌లు గోవిందు, రేణుకాబాయి, జగన్‌మోహన్‌చౌదరి, వెంకటరమ్మణమ్మ, పంచాయితీ కార్యదర్శులు రామలింగారెడ్డి, బాబ్జాన్, సీసిలు వేణు, జయచంద్రారెడ్డి, హేమభూషణ్‌తో పాటు వెలుగు సమాఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

## టివి5 కెమరామెన్ మృతి చాలా బాధాకరం



నివాళులు అర్పిస్తున్న పాత్రికేయులు

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త**

టివీ5 కెమారామెన్ శేఖర్(38) గుండెపోటుతో మృతి చెందడం చాలా బాధాకరం అని పలువురు పాత్రికేయులు అన్నారు. మంగళవారం ఎంపీడీఓ సమావేశం మందిరంలో శేఖర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ... శేఖర్ చిన్న వయసులోనే హఠాన్మరణం చెందడం ఆ కుటుంబానికి తీరని లోటు అన్నారు. పాత్రికేయ వృత్తిలో నైతిక విలువలు పాటించి తన ఔన్నత్యాన్ని చాటుకున్నవ్యక్తి శేఖర్ అన్నారు. ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆదేవున్ని కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక



ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీ కార్యదర్శులు

**తనకల్లు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలో మంగళవారం పంచాయతీ కార్యదర్శుల ఏకగ్రీవ ఎన్నిక నిర్వహించడమైనది. ఈ సందర్భంగా కోటపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా యూనియన్ పిలుపుమేరకు మండలంలోఓ కూడా కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయడమైనది, పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి కొంతమందిని ఎన్నుకోవడం జరిగిందన్నారు.

గౌరవ అధ్యక్షులు టిడి కృష్ణమూర్తి రెడ్డి, ఎం. దనుంజయ, ఉపాధ్యక్షులు బాబ్‌జాన్, కోశాధికాఇ చంద్రమోహన్‌నాయక్, ప్రధాన కార్యదర్శి శ్యామ్‌కుమార్, సభ్యులు రాజశ్రీ, ఎస్. ఆంజినేయులు, ఉదయ్‌కుమార్, కె. ఆంజినేయులు, సి. ఆంజినేయులు, సాధిక్‌వలి, సురేష్‌బాబు, నౌషాద్, కళ్యాణీ, ఎస్. మజీద్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సుల తనిఖీల్లో..

- 9 వాహనాలపై కేసులు నమోదు.. రూ.75వేలు అపరాధ రుసుం : ఎంఈఐ వర ప్రసాద్



పాఠశాల బస్సులో రికార్డులను తనిఖీ చేస్తున్న ఎంఈఐ వర ప్రసాద్

**కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

కదిరి పట్టణంలో వివిధ ప్రైవేట్ పాఠశాలలకు చెందిన బస్సులపై రవాణా శాఖ అధికారులు మంగళవారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. దాడుల్లో ట్యాక్స్ కట్టకుండా, అధిక సీటు కెపాసిటీ, డ్రైవర్ల లైసెన్సులు లేకుండా, రికార్డులు లేని 9 వాహనాలపై కేసులు నమోదు చేసి రూ.75వేలు అపరాధ రుసుము విధించినట్లు రవాణా శాఖ అధికారి వర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంఈఐ మాట్లాడుతూ.. పిల్లలను తరలించే బస్సులు కండిషన్‌గా ఉండాలని రవాణా శాఖ నిబంధనలకు అనుగుణంగా బస్సులను నడపాలన్నారు. ప్రతి బస్సులోనూ డ్రైవర్‌కు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు క్లీనర్ కచ్చితంగా ఉండాలన్నారు. రికార్డులు కచ్చితంగా ఉండాలని వాహన దారులు సూచించారు. దాడుల్లో అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ రాజేష్, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వర్షం ప్రభావం వల్ల వరిమడి మునిగిపోయి నష్టం

**తనకల్లు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**



వరిపంట నష్టపోయిన రైతు రామాంజులు

మండల పరిధిలోని ఎగువతోట్లపల్లి గ్రామానికి చెందిన రామాంజులు వరిమడి ఎకరా 25 సెంట్లు నాటడంతో సోమవారం కురిసిన భారీ వర్షం ప్రభావం వల్ల మడి మొత్తం కొట్టుకుపోవడంతో చాలా నష్టం కలిగింది. దాదాపు 80వేల పైన పెట్టుబడులు పెట్టి పంట పెట్టడంతో చాలా నష్టం కలిగిందని రైతు రామాంజులు వాపోయారు. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన రైతులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు తెలిపారు. అంతేకాకుండా అప్పులు చేసి ఆ పంట పైన పెట్టుబడి పెట్టి అప్పులపాలు అయ్యారనీ కొంత మంది రైతులు వాపోయారు. ఇలాంటి రైతులకు తగు న్యాయం చేయాలని వారు అన్నారు.

## రైతులకు కెవైసి తప్పనిసరి

-సిఈఓ మల్లికార్జున రెడ్డి



**నల్లచెరువు, ఆగస్టు 13, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సహకార సంఘం కార్యాలయం నందు మంగళవారం సీఈఓ మల్లికార్జున రెడ్డి ఓ ప్రకటన తెలిపారు. ఆయన మాట్లాడుతూ సహకార సంఘం కార్యాలయం నందు సభ్యత్వం ఉన్న రైతులు కెవైసి తప్పనిసరిగా చేసుకోవాలనీ సహకారం సంఘం కార్యాలయం ఇప్పటినుండి ఆన్‌లైన్‌లో కాబోతోంది. కెవైసి చేయని వాళ్ళు సహకార కార్యాలయంకు సంప్రదించి రైతుల యొక్క ఆధార్‌కార్డు, బియ్యం కార్డు, 2ఫోటోలు, సెల్‌ఫోన్ నెంబర్ కార్యాలయం దగ్గరకి తీసుకోరావాలని, కెవైసి చేయబడునని ఆయన తెలిపారు.

## కేరళ వరదబాధితులకు విరాళాల సేకరణ



విరాళాలు సేకరిస్తున్న దృశ్యం

**అమడగూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

కేరళ వరదబాధితుల కోసం మండల కేంద్రంలో మంగళవారం విరాళాలు సేకరించారు. ఇందులో భాగంగా సిఐటియు జిల్లా కార్యదర్శి లక్ష్మినారాయణ, సిఐటియు మండల కన్వీనర్ కేశవ, కో కన్వీనర్ బాబయ్య, మాబాష, ఓడిసి మండల కన్వీనర్ కుళ్లాయప్ప, ప్రాజెక్ట్ కార్యదర్శి రంగమ్మ, సెక్టార్ లీడర్లు సరళ, రమాదేవి, సరస్వతి, తదితరులు పీర్ల చావిడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ఎంపిడిఓ కార్యాలయం నుండి బస్టాండ్ కూడలి వరకు తిరుగుతూ విరాళాలు సేకరించారు. ఇందులో భాగంగా విరాళాల ద్వారా వచ్చిన 5450 రూపాయలను కేరళ వరదబాధితుల సహాయనిధికి సిఐటియు అంగన్‌వాడి యూనియన్ నుండి పంపడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేశారు.

## ఘనంగా శ్రీచౌడేశ్వరి గ్రామోత్సవం

**యల్లనూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**



శ్రీచౌడేశ్వరిదేవి విగ్రహాన్ని ఊరేగిస్తున్న దృశ్యం

మండల కేంద్రంలో మంగళవారం శ్రీచౌడేశ్వరిదేవి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో పాతపేటలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీచౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో బుధవారం శ్రీచౌడేశ్వరి విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా ఆలయంలో మంగళవారం ఉదయం ప్రాతఃకాలపూజ, యంత్రములకు అభిషేకము, గణపతి హోమము, రుద్ర, నవగ్రహ హోమములు, మంగళహారతి, అమ్మవారి గ్రామోత్సవం, సాయంత్రం ప్రదోష పూజ, అంకుర్పారణ, మృత్యం గ్రహనం, ప్రతిష్ఠా హోమాలు, ధాన్యాధివాసం కార్య క్రమాలను నిర్వహించారు. శ్రీచౌడేశ్వరి విగ్రహాన్ని పాతపేట, మెయిన బజార్, కోటవీధిలో ఊరేగింపు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు కొబ్బరికాయలు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రతిష్ఠలో భాగంగా బుధవారం ప్రాతఃకాలపూజ, యంత్రములకు అభిషేకము, దుర్గా హోమము, శ్రీచౌడేశ్వరి విగ్రహప్రతిష్ఠ తదుపరి పూర్ణాహుతి, కలిశోద్వాసన, బింబదర్శనం, బ్రాహ్మణ ఆశీర్వాదం, తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ప్రియదర్శిని మండల సమాఖ్య వార్షిక మహాసభ



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిడిఓ

**పుట్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం 21వ వార్షిక మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ శేషారెడ్డి, ఎంపిడిఓ యోగానందరెడ్డి, ఏపిఎం వెంకటరామిరెడ్డిలు సభ్యులకు పలు సూచనలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ 2023-24 సంవత్సరంలో సాధించిన విజయాల గురించి తెలియచేశారు. ఇందులో భాగంగా గత ఏడాది 4128 మంది పిఎంజె జెబివై, పిఎంఎస్‌బివై కింద చేర్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా 849 మందిని అభయహస్తం పథకం కింద రెన్యువల్, 135 మందికి బుక్ కీపింగ్‌పైన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే 2024-25 సంవత్సరంలో భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సిసిలు, యానిమేటర్లు, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సేవలో రెవెన్యూశాఖ

- తహశీల్దార్ శేషారెడ్డి



మాట్లాడుతున్న తహశీల్దార్ శేషారెడ్డి

**పుట్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

ప్రజాసమస్యలు పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవలో రెవెన్యూశాఖ అనే కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని తహశీల్దార్ శేషారెడ్డి పేర్కొన్నారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం విఆర్‌ఓలు, గ్రామ సర్వేయర్లతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 19వతేదీ వరకు మండలంలోని 17 రెవెన్యూ గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించి అర్జీలు స్వీకరించి వాటికి పరిష్కార దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా కుల, ఆదాయ సర్టిఫికెట్లు పెండింగ్‌లో లేకుండా ఎప్పటికప్పుడు జారీ చేసేవిధంగా విఆర్‌ఓలు, ఆర్‌ఐ వారి లాగిన్‌లో పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ మల్లేస్, రీ సర్వే డిప్యూటి తహశీల్దార్ మంజు, విఆర్‌ఓలు అంకన్న, రిజ్వానా, శ్రీనివాసులు, నరసింహులు, శ్యామల, నరేంద్ర, గ్రామ సర్వేయర్లు ఆనంద్, జగదీష్, మస్తాన్, లోహిత, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమానికి నిత్యావసరసరుకులు పంపిణీ



ఆశ్రమానికి నిత్యావసరసరుకులు అందచేసిన దృశ్యం

**యాడికి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రం కమలపాడురోడ్డు రాఘవేంద్రకాలనీలోని అగాపే వృద్ధాశ్రమానికి మంగళవారం యాడికి గ్రామానికి చెందిన వ్యక్తి నిత్యావసరసరుకులు పంపిణీ చేసినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఆశ్రమంలోని వృద్ధుల కొరకు బియ్యం ప్యాకెట్లు, కందిబేడలు, నూనె, తదితర నిత్యావసరసరుకులు అందచేసినట్లు ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా సరుకులు అందచేసి ఆయనకు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## శ్రీకోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు

**తాడిపత్రిరూరల్, ఆగస్టు 13 ప్రభాతవార్త**



మండలంలోని ఆలూరు కోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషే కాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్ద ఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించు కున్నారు. అదేవిధంగా శ్రీరంగ నాథ స్వామి, శ్రీషిరిడి సాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

## రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలను సమావేశానికి పిలవకపోవడం శోచనీయం

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**

పాఠశాల విద్యా సంచాలకుల రిజిస్ట్రర్డ్ ఉపాధ్యాయ సంఘాలను సమావేశానికి పిలవకపోవడం శోచనీయం అని ఫోరం ఆఫ్ రిజిస్ట్రర్ టీచర్ ఆర్గనైజేషన్స్ చైర్మన్‌కరణం హరికృష్ణ, సెక్రెటరీ జనరల్ అంకాల కొండయ్య, మీడియా కన్వీనర్ గరికపాటి సురేష్ సంయుక్త కార్యదర్శిలు వెంకట రెడ్డి, పెద్దన్న, బృందబాన్ డొలై, సోమరౌతు శ్రీనివాసరావు, అధికార ప్రతినిధులు బోనెల రమేష్, మాగంటి శ్రీనివాసరావు తదితరులు ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయసమస్యల పట్ల కేవలం రికగ్నైజ్ ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయడం ఆక్షేపనీయమన్నారు. క్షేత్రస్థాయిలో రిజిస్ట్రర్డ్ ఉపాధ్యాయ సంఘాల పాత్రను గుర్తించి సమావేశానికి ఆహ్వానించాలని కోరారు. గత చరిత్రనే ఎన్నేళ్లు కొలమానంగా తీసుకుంటారని ప్రశ్నించారు. ఉపాధ్యాయ సంఘాల గుర్తింపుకు ఎన్నికల నిర్వహించాలని, ఆ తర్వాతనే గుర్తింపు సంఘాల మాత్రమే ఆమ్వానించాలని ఫోర్టో తెలుపుతోంది. గుర్తింపు సంఘాల ఎన్నికలకు మేము సిద్ధమని ప్రకటించారు. అంత వరకు రిజిస్టర్ ఉపాధ్యాయ సంఘాలను కూడా ఉపాధ్యాయ సమస్యలు చర్చించే నిమిత్తం ఏర్పాటు చేసే ప్రతి సమావేశానికి రిజిస్టర్డ్ ఉపాధ్యాయ సంఘాలను ఆహ్వానించాలని విజ్ఞప్తి చేశారు. పిలవని పక్షంలో ఉపాధ్యాయ లోకానికి ఆమోదకరమైన రీతిలో నిర్ణయాలు లేనిపక్షంలో సంచాలకుల వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని చెప్పారు.

## 38 స్కూల్ బస్సులపై కేసులు నమోదు

**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 13 ప్రభాతవార్త**

జిల్లాలోని అన్ని ప్రాంతంలో మంగళవారం ఉదయం, సాయంత్రం, స్కూలు బస్సులను తనిఖీ చేయడం జరిగిందని రవాణా శాఖ ఉప కమిషనర్ వీర్రాజు తెలిపారు. ఈ తనిఖీలో మొత్తం 186 స్కూలు బస్సులను తనిఖీ చేసి, ఫిట్‌నెస్‌లేనినాలుగు వాహనాలపై, ఇన్సురెన్స్‌లేని ఆరు వాహనాలపై, పొల్యూషన్‌లేని పదకొండు వాహనాలపై, ట్యాక్స్ కట్టని మూడు వాహనాలపై, పరిమితికి మించి విద్యార్థులను తీసుకుని వెళ్తున్న 10 వాహనాలపై, ఇతర అంశాలలో 4 వాహనాలపై, మొత్తం 38 వాహనాలపై కేసులు పెట్టడం జరిగిందాన్ని, ఇందులో 6 వాహనాలను సీజ్ చెయ్యడం జరిగిందన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌ను ఇక మీదట కూడా కొనసాగిస్తామన్నారు.

## శ్రీచెన్నకేశస్వామి సేవలో డిఎస్‌పి దంపతులు



పూజల్లో పాల్గొన్న డిఎస్‌పి కుటుంబసభ్యులు

**యాడికి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో వెలసిన శ్రీలక్ష్మీచెన్నకేశస్వామిని మంగళవారం డిఎస్‌పి జనార్ధన్‌నాయుడు కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. ముందుగా డిఎస్‌పి దంపతులకు ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానఅర్చకులు హరిస్వామి, ఆలయ ఇఓ, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందచేసి ఆశీర్వదించారు. అనంతరం డిఎస్‌పి దంపతులను ప్రత్యేకంగా సన్మానించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లిని డిఎస్‌పి దంపతులు దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

## సికింద్రాబాద్‌కు తరలివెళ్లిన ఎంఆర్‌పిఎస్ నాయకులు



సికింద్రాబాద్‌కు వెలుతున్న ఎంఆర్‌పిఎస్ నాయకులు

**యాడికి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

సుప్రీంకోర్టులో ఎస్‌సి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వెలువడిన నేపథ్యంలో ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగ రానున్నారు. దీంతో ఆయనకు ఘనస్వాగతం పలికేందుకు యాడికి మండల ఎంఆర్‌పిఎస్ నాయకులు మంగళవారం భారీగా సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌కు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో ఎంఆర్‌పిఎస్ తాడిపత్రి నియోజకవర్గంన ఇన్‌చార్జ్ పుల్లయ్య, నరసింహులు, సూర్యుడు, రాజారత్నం, పుల్లన్న, నాగేష్, పెద్దఎత్తున మాదిగలు వున్నారు.

## రెండవ రోజు శిక్షణా కార్యక్రమం



పారిశుద్ధ్య కార్మికులకు సూచిస్తున్న ఇఓఆర్‌డి

**పుట్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మంగళవారం ఎంపిడిఓ యోగానందరెడ్డి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో తడి, పొడిచెత్తను వేరుచేసి వాటితో సంపద సృష్టించాలని, వాటిని ఎలా చేయాలన్న దానిపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఇఓఆర్‌డి ఆనంద్, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకంతో ర్యాలీ



జాతీయ పతాకంతో ర్యాలీ చేస్తున్న దృశ్యం

**పుట్లూరు, ఆగస్టు 13 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని వీధుల్లో మంగళవారం జాతీయపతాకంతో ర్యాలీ చేపట్టారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాల, ఆదర్శపాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్దఎత్తున జాతీయ పతాకాలను చేతబూని ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తిని చాటుతూ ఆగస్టు 15వతేదీన ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓ శ్రీదేవి, హెచ్‌ఎం విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఓబులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచండి

- సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ శేఖర్



సిబ్బందికి సూచనలు ఇస్తున్న సెబ్ డిప్యూటీ కమిషనర్

**కదిరి, ఆగస్టు 13 ప్రభాతవార్త**

నాటుసారా తయారీకి సంబంధించి పాత నేరస్తులపై గట్టి నిఘా ఉంచాలని సెబ్ డిప్యూటీ కమిషనర్ విజయ్‌శేఖర్ సిబ్బందికి ఆదేశించారు. మంగళవారం కదిరి పట్టణంలోని సెబ్ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులు, పాత కేసుల పురోగతి వివరాలను సిఐ నాగేంద్రమ్మకు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కదిరి పరిసర ప్రాంతాల్లో మద్యం సరఫరా అయ్యే మార్గాల్లో ప్రతిరోజు రూట్ వాష్ చేయాలన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి మన రాష్ట్రంలోకి మద్యం దిగుమతి కాకుండా గట్టి చర్యలు తీసుకోవడంతోపాటు నిత్యం వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐతోపాటు ఎస్సై అహ్మద్ అలీబాషా, సిబ్బంది పాల్గొన్నారు.

